
పెద్దకథ

# తప్పెవరిది?




పరిమళా సోమేశ్వర్

■ 'ఇందిర ఒక ఆంగ్లో యిండియన్‌ని పెళ్లాడిందట' హిస్టరీ లెక్చరర్ మిసెస్ మాధురీదేవి అంది బి. ఏ. క్లాసు లీవు [illegible]

ఆ వాక్యం వింటూనే ఎలక్ట్రిక్ షాక్ తిన్నదానిలాగ వ్రాస్తున్న నా చేతిలోని కలం ఆగిపోయింది. [illegible]

బి. యస్సీలో ఉండేది సన్నగా, పొడుగ్గా, నల్లగా ... చాలా యాక్టివ్‌గా ఉండేది. ఆ అమ్మాయేనా?' అడుగుతున్నారెవరో.

'ఔను. ఆ ఇందిరే' అంది మాధురీదేవి.

నా కళ్లు బైర్లు కమ్మినట్లయినయ్. ఏదో తెలియని భావోద్రేకంతో ఊగిపోయింది నా మనసు. ఇంధిర! ఔను ఆ ఇందిరే! ఈ క్షణంలో కనుక ఆ ఇందిర నా కంటబడితే ఖూనీ చేసేసి ఉందును! అనుకుంటున్నాను నేను.

ప్రశాంతమైన కొలనులో మట్టిబెడ్డ వేసి కెలికినట్లయింది నా మనసు ఇందిర పేరు విన్నంతనే. నా జీవితంలో ఎన్నడూ ఏ మనిషినీ అంతగా ద్వేషించలేదు. అసహ్యించుకోలేదు నేను. అందునా నా విద్యార్థినులంటే ఎంతో ప్రేమ నాకు. లెక్చరర్‌గా నా ఐదేళ్ల అనుభవంలో ఏ స్టూడెంటూ నన్ను అగౌరవపరచలేదు, నిర్లక్ష్యం చెయ్యలేదు—ఆఖరికి ఇందిర కూడా. కాని ఒక అమాయక బాలిక జీవితాన్ని సర్వనాశనం చేసిన ఇందిరను నేనే కాదు — ఆ భగవంతుడు కూడా క్షమించలేడు.

అప్పుడు మధ్యాహ్నం రెండుగంటలయింది. నాకు క్లాసు లేంలేవు. అందుచేత ఏవేవో స్మృతులను నెమరువేసుకుంటూ ఒంటరిగా కూర్చుండిపోయేను నేను. 'లంచ్'టైమవటం వలన మిగతా లెక్చరర్లంతా కాంటీన్‌నుండి ఏవేవో టిఫిన్లు తెచ్చుకు తింటున్నారు. నాకుమాత్రం తిండిమీద ధ్యాసలేదు. కాఫీ తెప్పించుకు తాగేను.

'ఏం సుమిత్రా! అలా ఉన్నావేం?' అనడిగింది కెమిస్ట్రీ లెక్చరర్ మిస్ రాధ నాకొల్లీగ్.

'ఏంలేదు. తలనొప్పిగా ఉంది' అని జవాబిచ్చేను ముక్తసరిగా.

మళ్లీ 'ఒంటరి తనం, ఆలోచనలు. సుజాత జ్ఞప్తికి వచ్చింది. సుజాత, ఇందిరల స్నేహం, వాళ్లిద్దరూ మాయింటికి రావటం, నన్నుకూడా ఒక స్నేహితురాలి వలె భావించి చనువుగా ఉండటం, ఇందిర చలాకీతనం, విలక్షణమైన అదోరకం తెగింపు, సుజాతలోని ముగ్ధత్వం...అన్నీ జ్ఞప్తికు రాసాగినయ్. కాని ఆతరువాత,

ఆ తరువాత—భగవాన్ ఆ ఉత్తరం! తల్చుకుంటానికే భయంవేస్తోందిప్పుడు.

ఆరోజు — ఆరునెల్లక్రితం అనుకోకుండా సుజాతను విజయవాడలో కలుసుకోవటం...ఔను. చూడగానే ఆమెను గుర్తేపట్టలేకపోయేను. ఆనాటి ఆమె ముఖం యిప్పటికీ గుర్తుకు వస్తే నా హృదయాన్నెవరో కెలికినట్లవుతుంది. పచ్చగా, ముద్దబంతి పువ్వులా మిసమిసలాడుతూ ఉండే సుజాత సన్నగా చీపురుపుల్లలా అయిపోయింది. నిర్మలంగా, దివ్యంగా వెలిగిపోయే ఆమె కళ్ళు నిర్జీవంగా ఉన్నయ్. ఈ ప్రపంచంలో సర్వస్వాన్నీ కోల్పోయినట్టున్న ఆమె ఆకారాన్ని చూసేనే నాకు కళ్ళనీళ్ళ పర్యంతం అయింది.

'అయ్యో! ఏమిటి సుజాతా! నువ్వేనా? ఏమిటిలా అయిపోయేవ్?' అన్నా నేను.

నీరసంగా నవ్వింది సుజాత 'ప్రారబ్ధం అంటారే! అదే మేడమ్! ఎంతచేసికొన్న వారికి అంతే ప్రాప్తి' అంది విరక్తిగా.

'అసలు సంగతేమిటో చెప్పకుండా ఏమిటీ మెట్టవేదాంతం? ఇందిర ఎక్కడుందిప్పుడు? ఆమె యెలాఉంది? ఈ మధ్య కనపట్టమే లేదు' అన్నా నేను.

ఇందిర మాట యెత్తగానే పాముకాటు తిన్నట్లుగా ముఖం పెట్టింది సుజాత. 'ఇందిర యెక్కడ ఉంటేనేం. అలాటి మనుషులు ఎక్కడ ఉన్నా, ఏంచేస్తున్నా సుఖంగానే వెళ్ళిపోతయ్ వాళ్ళ బ్రతుకులు. నాలాటి దౌర్భాగ్యులకు జీవితంలో మిగిలేది చీకటే మేడమ్' అంది.

ఇందిరను గురించి ఆమె అన్నమాటలు మరీ విచిత్రంగా తోచినయ్ నాకు. అంత స్నేహంగా ఉండేవాళ్ళు— యిప్పుడేమిటిలా మాట్లాడుతోంది? అయినా వెంటనే వాళ్ళిద్దరికీ మనస్పర్ధలు రావటం ఎంతో సహజమైన విషయంగా తోచింది నాకు. విరుద్ధ ప్రకృతులుగల వారిరువురి స్నేహంచూసి ఆనాడే నాలో లీలగా ఒక శంక పొడసూపేది. ఎందుకో సుజాతలాటి అమ్మాయిల మనస్తత్వానికి ఇందిర సరిపడదని నా కప్పుడే తోచింది.

'అయితే మరి మీ శ్రీవారి సంగతేమిటి? ఆయనేం చేస్తున్నారు?' అనడిగేను ఇందిర టాపిక్ మార్చేద్దామనే ఉద్దేశ్యంతో.

నేనలా అడగ్గానే సుజాత తలవంచుకుంది. పాలిపోయిన ఆమె చెక్కిళ్ళ మీదుగా కన్నీటిధారలు ప్రవహించ సాగినయ్. మునిపంటితో పెదవులను నొక్కుకుంటూ దుఃఖాన్ని దిగమింగుకోవటానికి శాయశక్తులా ప్రయత్నిస్తోందామె.

నాకు మతిపోయినట్లయింది. సుజాత జీవితంలో ఏవో సుడిగుండాలు బయలుదేరినట్లు స్పష్టాస్పష్టంగా తెలుస్తోంది. కాని ఆమెలాటి అతి సామాన్యమైన స్త్రీ జీవితంలో కూడా సుడిగుండాలుంటాయిని ఎవరూ ఊహించనుకూడా లేరు.

'ఏమయింది సుజాతా? ఆ రోజుల్లో స్టూడెంటుగా ఉండేప్పుడే నాతో ఎంతో చనువుగా ఉండేదానివి. ఇప్పుడెందుకిలా దాస్తావ్ నా దగ్గర? నీ బాధేమిటో చెప్పరాదా నాకు? నీకు అక్కయ్యలెవ్వరూ లేరనీ, నన్నే అక్కయ్యగా భావించుకుంటాననీ అనేదానివి. ఇప్పుడిలా సంకోచిస్తావెందుకు? నీకు ఏమీ సహాయం చెయ్యలేకపోయినా కనీసం నీ బాధలో పాలు పంచుకోగల హృదయం నాకుంది. ఆ సంగతి కూడా నీకు వేరే చెప్పాలా?' అన్నాను. ఆమె వెంటనే కళ్ళు తుడుచుకుని నా చేతిని పట్టుకుంది.

'తప్పకుండా మీకు చెప్తాను మేడమ్. కాని యిప్పుడు కాదు. మీరు ఈరోజే హైద్రాబాద్ వెళ్ళిపోతున్నారు కదూ? నా గురించి మీకు తెలిసినవి, తెలియనివీ కనీసం ఊహించనివీ- ఎన్నో విషయాలతో మీకు ఉత్తరం వ్రాస్తాను' అంది నా చేతిని మృదువుగా నొక్కుతూ.

అదే ఆఖరిసారి ఆమెను చూడటం. తరువాత రెండురోజులకు కార్చిచ్చులా ఆమె హృదయాన్ని దహించివేస్తున్న బాధనంతటినీ మూటగట్టుకొని వచ్చింది ఆమె ఉత్తరం.

'మిసెస్ సుమిత్రారావ్? ఏమిటలా కూర్చుండి పోయేరు? ఈరోజు యింటికి వెళ్ళదలచుకోలేదేమిటి?' అంటోంది మిసెస్ కుల్‌కర్ణి.

ఆలోచనలనుండి తేరుకుని లేచేను. వాచీ చూసుకునేసరికి టైము నాలుగయింది. బెల్లయిన శబ్దం కూడా వినిపించలేదన్నమాట నాకు.

భారంగా అడుగులేసుకుంటూ ఉమెన్సు కాలేజి ఆవరణనుండి బయటపడ్డాను.

ఆ తరువాత ఎలా యిల్లుచేరిందీ కూడా సరిగ్గా గుర్తు లేదు.

ఆయన క్యాంప్‌కి వెళ్ళేరు. ఇంకా వారంరోజులకుగాని రారు. ఒంటరితనం నాలోని దిగులును మరింత ఎక్కువ చేసింది.

వెంటనే స్టౌ వెలిగించి టీ చేసుకుని తాగేను. టీ కలుపుతున్నంతసేపూ సుజాత జ్ఞప్తికి వచ్చింది. 'నాకూ మీలాగానే స్ట్రాంగ్ టీ అంటే యిష్టం మేడమ్. మనిద్దరికీ చాలా పోలికలున్నయ్. తప్పకుండా పూర్వజన్మలో మనిద్దరం అక్కచెల్లెళ్ళమే అయి ఉంటాం. సందేహం లేదు.' అనేది సుజాత.

'అక్కడికి పూర్వజన్మ అనేదేదో ఉండి యేడిసినట్లు— బయాలజీ స్టూడెంటు అయివుండి, రోజూ కప్పల్ని, ఎలుకల్ని పరపర కోసేస్తూ కూడా శరీరాల్లో ఆత్మలనేవి ఉంటాయని, వాటికి జన్మలుంటాయనీ నమ్మే ఫూల్ని నేనెక్కడా చూడలేదు' అనేది ఇందిర.

'పోదూ! నీ నాస్తికత్వం నువ్వూనూ. ఇప్పుడా కప్పల సంగతెత్తకు బాబూ. వాంతొస్తోంది. ఇంత మంచి టీ కూడా వెళ్ళిపోయేట్లుంది' అనేది సుజాత.

టీ తాగాక రీడింగ్ రూములోనికి వెళ్ళేను. ఆర్నెల్ల క్రితం సుజాత నుండి వచ్చిన ఉత్తరాన్ని ఆర్గానిక్ కెమిస్ట్రీ బుక్కులో పెట్టేను. షెల్ఫులో పుస్తకాల దొంతరల మధ్య నిలువుగా పెట్టిన ఆ పుస్తకాన్ని చేతిలోకి తీసుకున్నాను.

అందులోనుండి ఉత్తరాన్ని తీస్తుంటే నా చేతులు వణికినయ్. ఉత్తరాన్ని చేతిలోకి తీసుకొని పుస్తకాన్ని టేబుల్ మీద పడేసేను.

వెళ్ళి కుర్చీలో కూర్చుని టేబుల్ లైటు వేసేను. గదంతా చీకటిగా ఉన్నట్లనిపించింది. నా ఆలోచనల్లో పడి వాతావరణాన్ని గమనించనే లేదు. ఎప్పుడు ప్రారంభమయిందో కాని వర్షం, ధారలుగా కురుస్తోంది. బయట వున్న పూల మొక్కలు గాలికి అల్లల్లాడుతున్నాయ్. వాతావరణం చల్లగావుంది. నా మెదడులో మాత్రం ఏదో వేడి.

ఉత్తరం విప్పేను. ఆ ఉత్తరాన్ని యించుమించు ప్రతి సాయంత్రం వీలు చిక్కినప్పుడల్లా చదువుతూనే వుంటాను నేను. కాని ప్రతిసారీ ఉత్తరం చదవటం అవగానే నా శరీరం, మెదడూ కూడా మొద్దుబారిపోతయ్, నేను చదివినదంతా

# తప్పెవరిది?

నిజమా, కలా అన్న సంశయం కలుగుతుంది.

ఒక్క క్షణం కళ్లు మూసుకున్నాను. పైన డాబామీది తూములనుండి పెద్ద పెద్ద ధారలుగా, ఏనుగు తొండాల్లోనుంచి వస్తున్నట్లు వర్షపు నీరు పెద్దగా చప్పుడు చేస్తూ కింద పడుతోంది. రివ్వున వీస్తూన్న గాలి. ఉండుండి అసహాయురాలైన స్త్రీ హృదయాన్ని చీల్చుకువచ్చిన రోదన ధ్వనిలా ఉరుములు ఫెళఫెళమంటున్నయ్.

కళ్లు తెరిచేను. జాలిగా చూస్తూన్న సుజాత కనిపించింది ఉత్తరంలో. యాంత్రికంగా చదవటం ప్రారంభించేను.

డియర్ మేడమ్!

మీరీసరికి ట్రైన్‌లో ఉండి ఉంటారు. ఇప్పుడు రాత్రి పది గంటలయింది. ఇంట్లో అంతా నిద్ర పోతున్నారు ఆదమరచి. నా చుట్టూ చీకటి — చిక్కటి చీకటి. ఆ చీకటి మధ్య నా గదిలో కొవ్వొత్తి దీపం వెలిగించుకుని వాళ్లకు నిద్రాభంగం కలగకుండా నిశ్శబ్దంగా కూర్చుని మీకీ ఉత్తరం వ్రాస్తున్నాను. ఈ ఉత్తరం మొదలెట్టే ముందు నా గత జీవితంలోకి వోసారి తొంగిచూసుకున్నాను అమాయకత్వం, నైర్మల్యం మూర్తీభవించిన ఆ మధుర జీవితంతో యిప్పటి నా జీవితాన్ని పోల్చుకుంటే నాకే ఆశ్చర్యంగా వుంది. సుఖదుఃఖాలు వెలుగునీడల్లా మానవ జీవితాన్ని అంటి పెట్టుకునే మాట నిజమే. కాని యిరవై సంవత్సరాలు నిండకుండానే శాశ్వతంగా చీకటి వలయంలో 'చిక్కుకుపోయే నాలాంటి నిర్భాగ్యు లెక్కడయినా ఉంటారా?

సరే. అసలు సంగతికి వద్దాం. నేను పియూసీలో చేరినప్పుడు ఎలా ఉండేదాన్నో మీకు గుర్తుండే ఉంటుంది. సనాతన కుటుంబంలో పుట్టి, పల్లెటూర్లో ఎస్సెల్సీ ప్యాసయి వచ్చిన నేను హైద్రాబాదు నగర వాతావరణాన్ని చూసి మొదట బెంబేలుపడినమాట నిజం. కాలేజీలోని మిగతా అమ్మాయిల బట్టలు, మాటలు, నడత అన్నీ విచిత్రంగా, విలక్షణంగా కనిపించేవి నాకు. నాతోపాటు పియుసీలో చేరినవాళ్లే, నా వయసులోనివాళ్లే నా కంటికి అద్భుతంగా కనిపించేవాళ్లు. మొదట నా కట్టూబొట్టూ చూసి అంతా చిత్రంగా చూసేవాళ్లు నా వంక. సభ్యతకోసం నా మొహంమీదే నవ్వకపోయినా వాళ్ల కనుకొలకుల్లో లిప్తపాటు మెరసి మాయమయ్యే అపహాస్య రేఖను గుర్తించగలిగిన నేను సిగ్గుతో చితికిపోయేను. తరువాత కొద్దినెలల్లోనే నేను కూడా వాళ్లలో ఒకతెగా మారిపోయేననుకోండి.

ఆ సంవత్సరమే మీరు కొత్తగా ఎమ్మెస్సీ ప్యాసయి కాలేజీలో చేరేరు. మీరు ఎంతో సింపుల్‌గా ఉంటారనీ, చక్కని ఉచ్చారణతో యింగ్లీషు మాట్లాడతారనీ మా క్లాసమ్మాయిలంతా మిమ్మల్ని మెచ్చుకునేవారు. ఇక నాకు కెమిస్ట్రీక్లాసున్నరోజు పర్వదినంగా ఉండేది. ఎప్పుడు క్లాసుతీసుకుంటారా, ఎప్పుడు మీరు అడిగే ప్రశ్నలకు గడగడమని గుక్కతిప్పుకోకుండా సమాధానాలిద్దామా అని కాచుకునేదాన్ని క్లాసులో ఎప్పుడూ సరియైన సమాధానాలు చెప్పేననీ, పరీక్షల్లో ఫస్టుమార్కులు ఎప్పుడూ నాకే వచ్చేవనీ మీరు నన్నెంతో అభిమానించేరు. మీరు, ఇతర లెక్చెరర్లు నన్ను అభిమానంగా చూడటంతో మిగతా విద్యార్థినులలో అంతకుముందు నా మీదఉన్న నిరసన భావన పోవటమేకాక కొందరిలో నా మీద అసూయ కూడా బయల్దేరింది.

ఇక పోతే క్లాసు బయట నా జీవితం మరింత చిత్రంగా ఉండేది. కట్టూబొట్టూలో అయితే మిగతా విద్యార్థినులను అనుకరించటం నేర్చుకున్నాను కాని వాళ్లభావాలు, ఆలోచనలు నా మనస్తత్వానికి సరిపడేవి కావెందుకో, వాళ్లంతా మగవాళ్లను గురించి, సినిమాల గురించీ, నగరంలో ప్రముఖస్థానాల నాక్రమించిన వ్యక్తులను గురించీ వెలిబుచ్చే అభిప్రాయాలు విచిత్రంగా, దారుణంగా ఉండేవి. మగపిల్లలు ఆడపిల్లలను వెక్కిరించటం వెంటపడటం ఎరుగుదును కాని ఆడపిల్లలే ఒంటరిగా వెళ్తున్నమగపిల్లాడిపై ఛలోక్తులు విసరటం, వీలైతే అవమానపరచటం నా కెంతో ఆశ్చర్యాన్ని కలిగించేవి. ఉమెన్సు కాలేజీల్లో చదువుకున్న అమ్మాయిలందరూ అలాగే ఉంటారని కాదనుకోండి. కాని వాళ్ల సంఖ్య చెప్పుకోదగ్గ సైజులోనే ఉండేది. స్వేచ్ఛమోతాదుని మించినప్పుడు పురుషులే కాదు, స్త్రీలు కూడా తమలోని విశృంఖల భావాలను వెల్లడి చెయ్యటానికి వెనుదీయరని తెలిసింది నాకు.

ఉదాహరణకి, మా కాలేజీ ఆవరణలో రకరకాల పూలమొక్కలేకాక చల్లని నీడనిచ్చే పెద్ద పెద్ద వృక్షాలు కూడా ఉన్నయ్ అందులో ఒక జామిచెట్టు కింద పదిమంది కూర్చునేందుకు వీలుగా ఒక పెద్ద రాతిబండ ఉండేది. దాన్ని అంతా 'లవర్స్‌రాక్' అని పిలిచేవాళ్లు. మొదటిసారిగా ఆ మాట విన్నప్పుడు ఉలిక్కిపడ్డాను నేను. ఆ తరువాత తరచూ అమ్మాయిలు 'లవ్' అన్న పదాన్ని ఎంతో చవకగా, అసందర్భంగా వాడటం విని మరింత స్తంభించిపోయేను. ఎంత చదువుకున్నా స్త్రీలకి సిగ్గే సింగారమని భావించే కొద్దిమంది ఆధునిక యువతుల్లో నేనూ ఒకతిని. అంటే కాస్త వయసులోఉన్న పురుషుడు కనిపించగానే అష్టవంకర్లుతిరుగుతూ, ఓరచూపులు చూడాలనికాదు నా ఉద్దేశ్యం. పురుషులను గురించి అతిగా ఆలోచించటం, ఎల్లప్పుడూ వాళ్లని గురించే మాట్లాడుకోవటం ఏదేశంలోనైనా, ఏకాలంలోనైనా స్త్రీకి శోభనివ్వదని నా అభిప్రాయం. అలా నా పీయూసీ అంతా 'అబ్జర్వేషన్'లోనే గడచిపోయింది.

బి యస్సీ లోకి వచ్చేసరికి నేనుకూడా కాస్త కరుకుదేలేను—అంటే ఆ వాతావరణాన్ని చూసి చలించటం మానేసేను. ఆ స్థితిలో ఇందిర ప్రవేశించింది మా కాలేజీలో. ఆమె పీ యు. సీ. బొంబాయిలో ప్యాసయి యిక్కడకు వచ్చింది. వాళ్లనాన్న సెంట్రల్ గవర్నమెంటు ఉద్యోగి.

వస్తూనే ఇందిర కాలేజీ విద్యార్థినులందరిలోనూ కలవరం రేపింది. ఆమెను స్నేహం చెయ్యని అమ్మాయి లేదు. ఆమెను మెచ్చుకోని లెక్చరర్ లేదు దానికి కారణం ఆమె మంచితనం, తెలివితేటలు కావు. ఆమెలో ఎవ్వరిలోనూ లేని కలుపుగోలుతనం ఉంది. కాస్త ఫ్యాషనుగా ఉండే అమ్మాయిలతో లిప్‌స్టిక్ ని గురించి, హెయిర్ స్టయిల్ ని గురించీ, ఇంగ్లీష్ పిక్చర్లను గురించి


మాట్లాడేది. నాలాటి తెలివిగల విద్యార్థినులనబడేవాళ్లతో క్లాసుపుస్తకాలను గురించి, యూనివర్శిటీ రాంకులు, గోల్డు మెడల్సు గురించి మాట్లాడేది. కొంచెం సనాతనంగా అమ్మాయిలతో 'మడి' కట్టుకోవటంలో మన పూర్వీకుల అంతరార్థం, వాళ్లుచేసే చాదస్తపు పరిశుభ్రమైన పనులు సైంటిఫిక్‌గా ఎలా ఆచరణీయమైనవో, గోంగూర పచ్చడి ఎలాచేస్తే రుచిగా ఉంటుందోలాటి విషయాలు మాట్లాడేది. అందుకే ప్రతి విద్యార్థినికీ ఆమె సన్నిహితురాలు కాగలిగింది వచ్చిన నెలరోజుల్లోనే.

అలాగే లెక్చరర్లదృష్టిలో పడటానికి క్లాసయిపోగానే, వాళ్లవెంట స్టాఫ్‌రూమ్‌కే వెళ్లి ఫలానా 'రియాక్షన్' ఎలా జరుగుతుందో, 'ఫలానా ఈక్వేషన్' ఎంతకీ బాలెన్సు కావటం లేదనో చెప్పి వాళ్లచేత మళ్లీ పాఠం చెప్పించుకునేది. దానికితోడు సహజంగా చురుకైనదీ, చమత్కారంగా మాట్లాడేదీ అవటంవలన లెక్చరర్లుకూడా ఆమె అంటే యిష్టపడేవారు. ప్రతి లెక్చెరరూ మిగతా విద్యార్థినులు 'విష్' చేసినప్పుడు ప్రతిగా విష్‌చేసి ముభావంగా వెళ్లిపోతారు. కాని ఆమెను చూడగానే ఎలాటివారైనా ఓచిరునవ్వు నవ్వేవాళ్లు. ఆఖరికి ఎంతో ముభావంగా ఉండే మిమ్మల్ని కూడా కవ్వించి దగ్గరకు రాగలిగింది.

ఇవన్నీకాక కొద్దిమంది విద్యార్థినులకు తప్ప అందరికీ తెలియని కొన్ని చిత్రమైన గుణాలున్నాయి ఇందిరలో. వాళ్ల నాన్నది తక్కువ ఉద్యోగమేం కాదు. ఆమె ఖరీదైన దుస్తులే ధరించేది. కాని ఒక్కనాడుకూడా కాంటీన్‌లో ఒకకప్పు కాఫీకి డబ్బులిచ్చేది కాదు సాధారణంగా నలుగురైదుగురం కలసి జట్టుగా వెళ్తూండేవాళ్లం. సమయానికి ఎవరో ఒకరు బిల్లు చెల్లించేవాళ్లు. లేదా ఎక్కువ బిల్లయినపుడు ఇద్దరు కలసి చెల్లించేవాళ్లు. కొందరు పిసినార్లు ఎంతమందితో కలసివెళ్లినా తమ బిల్లు తాము చెల్లించుకోవటం చూసేనుకాని ప్రతిసారీ తన కాఫీకికూడా ఎదుటివాళ్లతో డబ్బిప్పించటం, అందునా ఒక ఆడపిల్లలో యిలా రకమైన గుణం ఉండటం విడ్డూరంగా అనిపించేది. ఆమెకు కాలేజీలో, అందరూ ఫ్రెండ్సే అవటంవల్ల పియుసీ, ఫైనలియర్ అనే బాధలేకుండా రోజుకోజట్టుతోకలసి కాఫీ తాగటంవలన మొదట్లో యెవరికీ ఆమె డబ్బులివ్వటం లేదన్న ధ్యాస వుండేది కాదు. కాని క్రమంగా ఫస్టియర్ అయిపోయేసరికి ఆమె బండారం కాస్త బయట పడిపోయింది. దానికితోడు కాలేజీ అయిపోయినాక రిక్షా పిలిచి అన్నీ మాట్లాడిన తరువాత పక్కనున్నామెతో 'చూడవోయ్. నాదగ్గర టెన్ రుపీ నోట్ ఉంది. నీదగ్గర వో ఐదవాం ఛేంజి ఉంటే యిస్తావ్?' అనేది. ఆ అమ్మాయితోటి పరిచయం ఎంతమాత్రమైనదైనా కానీయండి ఆమె అడగటానికి సంకోచించేది కాదు. ఇక ఆ పక్కనున్న అమ్మాయికూడా మొహమాటంకొద్దీ ఎంతడిగితే అంతిచ్చేది.

అంతేకాక ఎవరినన్నా పెన్సిలు, పెన్ను అడిగి తీసుకుందంటే మళ్లీ తిరిగి ఇచ్చేది కాదు. 'సారీ! పోయిందోయ్ ఎక్కడో' అనో, లేక 'అరె. ఇంటి దగ్గర మరిచి వచ్చేను. రేపు తప్పకుండా తెచ్చిస్తాను' అనో అనేది. ఆ 'రేపు' యెప్పటికీ 'రేపు' గానే వుండిపోయేది — ఏదో సామెత చెప్పినట్లు.

పోనీ యివన్నీ అల్పమైన లోపాలు అని సరిపెట్టుకోందా మనుకున్నా ఆమెలోని మరో దారుణమైన లక్షణం యేమిటంటే ఆమెకు మగవాళ్లంటే తగని 'పిచ్చి'! ఆశ్చర్యపోతున్నారా మేడమ్? నిజంగా నేనైతే మొదట్లో ఆమె ధోరణి చూసి హడలిపోయాననుకోండి. రిక్షావాడి దగ్గర నుండి పెద్ద పెద్ద ఆఫీసర్ల వరకు నఖశిఖ పర్యంతం పరీక్షగా చూసి విమర్శించేది. 'అతని ముక్కు చాలా బాగుంది కదూ!' 'వో...వాడి హాండ్సమ్ పర్సనాలిటీ!' 'ఆయనలో ముసలితనం వచ్చినా

మూలశంకకు
త్వరగా
సమర్థమైన
హెడెన్సా
ఉపశమనము పొందుడు
శస్త్రచికిత్స
అవసరముండదు!
DOL-327 TEL

ఫోల్డింగ్ 50 షాట్ పిస్టల్
లైసెన్స్ అక్కరలేదు. అమెరికన్ మోడల్. దొంగలు, క్రూరమృగముల నుండి రక్షించుకోండి. ఉల్లాస ప్రయాణాలు, యాత్రలు, నాటకాలకు పనికివచ్చేది.

ఆటోమేటిక్ 50 షాట్లు ఏర్పాటుగలదు. తేలికైనది. ఇందు నుండి వెలువడు దివ్య రవ్వలు మిమ్మును కాపాడును. ధర: 50 షాట్లు నెం.33 రు 13/50. జర్మన్ మోడల్ నెం. 99 రు. 15/50. వి.పి.పి. చార్జీలు రు. 2/50. లెదర్ కేస్ రు.7/- అదనపు షాట్లు 100కి రు. 5/-
GEM ARTS (WAPM-15)
P. Box 1325, Delhi-6

వాయిదాల మీద ట్రాన్సిస్టర్లు
నెలకు రు. 30/- ల వాయిదా చెల్లుబడిమీద 'నేషనల్' పోర్టబుల్ 3 బ్యాండ్లు ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు వగులనట్టి ప్లాస్టిక్ కాబినెట్‌లో పొందండి. వ్రాయండి.

JAGSON AGENCIES (WAPM-88)
P. B. 1212, Delhi-6

# తప్పెవరిది?

చూడు ఎంత రొమాంటిక్‌గా ఉంటారో!' 'ఇతను నచ్చు రాజకుమార్‌లా ఉన్నాళ్లే!' 'అతడు నవ్వుతూంటే దిలీప్ కుమార్‌లా లేడూ?' 'ఈ పిల్లగాడెవడో ఆడపిల్లలా ముద్దొస్తున్నాడే' యిలా వుండేవి ఆమె మాటలు. మొదట్లో ఆమె వెలిబుచ్చే ఈ అభిప్రాయాలను చూసి మూర్ఛపోయినంతపనయేది నాకు. కాని ఆ తరువాత ఆమె వెలిబుచ్చే యిూ అమూల్యమైన అభిప్రాయాలను (మగవాళ్లను గురించి) మెచ్చుకునే అమ్మాయిలుకూడా ఉన్నారని గ్రహించేక మరింత విస్తుపోయేను.

కొంచెం వర్షం వచ్చిందంటే మేమంతా (స్వంతకార్లు ఉన్నవాళ్లుతప్ప) బస్సుల్లో, రిక్షాల్లో నానా అవస్థలుపడి బట్టలనిండా బురదనీళ్లు చల్లించుకుని కాలేజీకి వచ్చేవాళ్లం. కాని ఆమెమాత్రం పువ్వులా వాడకుండా కాలేజీకి వచ్చేది. 'బస్టాప్‌దగ్గర నించుండగా ఓకారు కనిపించింది. ఆపి 'లిఫ్ట్' యివ్వమన్నాను. ఆయనెవరో పెద్ద ఆఫీసర్‌లాగే ఉన్నాడు, చాలా యంగ్ ఫెలో. వెరీనైస్ జెంటిల్‌మన్. చాలాచక్కగా మాట్లాడేడు దారిలో వస్తున్నంతసేపు...' అలా చెప్పకొచ్చేది.

ఇందిరకు మరోపిచ్చి ఉండేది—జ్యోతిషం అంటే పడిచచ్చేది. మా ఉమెన్సు కాలేజీ కాంపౌండు పక్కనే చిలక జోస్యం చెప్పేవాళ్లు వరసగా కూర్చునేవాళ్లు. అందులో ప్రతిఒక్కరి దగ్గరకూ వెళ్లి చెప్పించుకునేది అదేంచిత్రమో నిజంగానే వాళ్ల జ్యోతిష శాస్త్రపరిజ్ఞానంవల్లనైతేనేం, లేదా ఆమె ముఖాన్నిచూసి ఆమె మనస్తత్వాన్ని చదవగలిగినందునైతేనేం వాళ్లెప్పుడూ ఆమె పెద్ద ఆఫీసర్‌కి భార్య అవుతుందని, ఆమెది బ్రహ్మాండమైన జాతకమనీ చెప్తూండేవాళ్లు. అప్పుడు ఆమె ముఖంలోని భావాలుచూడాలి; నిజంగా ఆఫీసర్ భార్య అయినంత గర్వంగానూ చూసేది మావంక. ఫైనలియర్‌లోకి వచ్చేసరికి ఆమె ప్రవర్తన శ్రుతిమించటం మొదలెట్టింది. తను యింటినుండి కాలేజీకి వచ్చేలోపల ఎంతమంది 'రోమియో'లు వెంటబడిందీ వర్ణించి 'అబ్బ. యిదంతా చూస్తుంటే సిగ్గేస్తోంది' అని బయట కక్కడికి కదలను ఆమె అనేది నిజంగాను ప్రదర్శిస్తూ.కాని ఆమె కళ్లల్లో పెదవుల్లో తృప్తితో కూడిన గర్వరేఖలు తొంగిచూస్తూ ఆమె హృదయాన్ని చెప్పక చెపుతూ ఉండేవి. మరో చిత్రమైన విషయమేమిటంటే ఆమె అలా చెప్తుంటే మిగతా అమ్మాయి లందరూ ఆమెని అసహ్యించుకోవటం పోయి నోరెళ్ళబెట్టుకుని వింటూండేవారు! పైగా ఆమెలో తమలో లేని ఏదో అధిక్యత ఉన్నట్లు భావించి 'యిన్ఫీరియరిటీ' ఫీలయ్యేవాళ్లు. కొందరు ఆమె యెదురుగా లేనప్పుడు ఆమెని విమర్శించినా అందులో అసహ్యంకన్న అసూయే యెక్కువగా కనపడేది నాకు. అదంతా చూస్తుంటే నా కనిపించింది. ప్రతి అమ్మాయిలోనూ ఓ 'ఇందిర' ఉందనీ, అవకాశాల్లేకో, ధైర్యం చాలకో మంచిగా కనిపిస్తారు తప్ప ప్రతిస్త్రీలోనూ ఆ విశృంఖలత ఉంటుందనీ, అందుకనే ఇందిర లాటి స్త్రీలను చూసి అసూయపడినా లోలోపల ఆమెని అంతా యిష్టపడతారనీ అనిపించింది నాకు ఓక్షణం. వెంటనే నన్ను నేను ప్రశ్నించుకున్నాను. 'ఐతే నేను కూడా అలాటిదాన్నేనా?' ఆ ప్రశ్న సూటిగా నన్ను నేను వేసుకోగానే లజ్జతో, జుగుప్సతో నా శరీరం కుంచించుకు పోయింది. నేను పుట్టిపెరిగిన వాతావరణం, నేర్చిన సంస్కారం అలాటి ప్రశ్న వేసుకోవటానికే అంగీకరించవు.

ఇందిరను గురించి యింతగా ఎందుకు వ్రాస్తున్నావా, నా జీవితానికీ, ఆమెకూ గల సంబంధమేమిటా అని మీరు ఆశ్చర్యపోవచ్చు. మా కాలేజికి సుడిగాలిలా వచ్చిన యిూ ఇందిర నా జీవితంలో సుడిగుండాలు లేపగలదని ఆనాడు కలలో కూడాతలచం లేను నేను. ఎప్పుడు మొదలయిందోఎలా అభివృద్ధి చెందిందోగాని మాయిద్దరి స్నేహం, క్రమంగా ఇందిర నా జీవితంలో ఒక భాగమైపోయింది. ఈ రకమైన మైత్రి కోసం మా యిరువురిలో ఎవరూ ప్రయత్నించలేదు. అతి సహజంగా అనివార్యంగా అప్రయత్నంగా జరిగిపోయింది మాస్నేహం. ఆ స్నేహం అభివృద్ధి అవుతున్నకొలదీ నన్నేదో విపరీతమైన భయం ఆవహించేది. ఆమె సమక్షంలో ఉండి ఆమెతో తిరుగు

తున్నంతసేపూ ఏవో నీలినీడలు నా జీవితాన్ని ఆవరించుతున్నట్లు ఊహించుకుని భీతిల్లేదానివి.

పల్లెటూరులో ఓ సనాతన కుటుంబంలో పుట్టిన నాకు ఇందిరతోటి స్నేహం హాయికన్న ఎక్కువగా బాధే కలిగించింది. కాని అదేం చిత్రమో యింటికి వెళ్ళాక ఆమెకు 'రేపటినుండి దూరంగా ఉండాలి' అని ఎంత గట్టిగా అనుకున్నా మర్నాడు కాలేజీకి వచ్చేసరికి నవ్వుతూన్న ఇందిర ముఖం ఎదురైనా ఆలోచనలన్నీ చెదరగొట్టేది.


చివరకు ఆమె స్నేహం నామీద యెంతటి ప్రభావాన్ని చూపిందంటే మధ్యాహ్నం క్లాసులు ఎగ్గొట్టి హొటళ్ళకీ, సినిమాలకూ వెళ్తూండే దానిని నేను ఆమెతో కలిసి.


'చదువు పాడవుతుందని నేను భయపడినప్పుడల్లా నిర్లక్ష్యంగా నవ్వేది ఇందిర. 'ఇదిగో అమ్మాయ్. నువ్విలా పుస్తకాల పురుగయ్యావంటే జీవితంలో ఎందుకూ పనికిరాకుండా పోతావే. కాబట్టి నే చెప్పినట్లు విను. ఒక మనిషి తన జీవితకాలంలో అనుభవించే బంగారు క్షణాలు యేవంటే అది విద్యార్థి దశేనని చెప్పవచ్చు. మనసు, శరీరం వికసిస్తూన్న ఈ సమయంలో లోకాన్ని గురించి ఎంత తెలుసుకుంటే అంత మంచిది. కాలేజీ కాంపౌండే ప్రపంచమనీ, నువ్వు చదివే పాఠ్య పుస్తకాల్లోనిదే విజ్ఞానమని భ్రమపడకు. బయట కొచ్చి ఓసారి యీ విశాల ప్రపంచంలోకి చూడు. ఎంత జీవితం ఉన్నదో, ఎలాటి జీవితం ఉన్నదో యిక్కడ నీకే తెలిసి వస్తుంది' అనేది.

ఆమె వాక్కులో ఏం మహత్యం ఉందో కాని నాగ స్వరం విన్న పాములాగా ఆమె వెంట వెళ్ళేదాన్ని నేను. హొటళ్ళకి వెళ్ళటం, సినిమాలు చూడటం క్షమించరాని అపరాధాలు కాకపోవచ్చు. కాని ఆ వయసులో, పెద్దలకు తెలియకుండా యీ రకమైన జీవితాన్ని దొంగచాటుగా అనుభవించటం ఆడపిల్లలకి తగదని నా అంతరాత్మ గోలపెట్టూండేది. అంతటితో ఆగిపోయినా బాగుండేది. సాయంత్రం కాలేజీ వదిలే వేళకు ఆమె కోసం 'బాయ్ ఫ్రెండ్సు' బయట నిల్చుని ఉండేవాళ్ళు. ఆమె వాళ్ళను చూస్తూనే 'హలో!' అంటూ ఎంతోకాలం నుండి పరిచయమైన వాళ్ళతో వలె ప్రవర్తించేది. ఆ తరువాత వాళ్ళతో యెలా పరిచయమయిందీ అడిగితే ఆమె సమాధానం యేమిటో తెలుసా? ఒకతను కాలేజీకి వస్తుంటే తన కారులో 'లిఫ్టు' యిచ్చేడు. రెండవతను బస్సులో ఒకసారి నిల్చుండగా చేతిలోని పుస్తకాలు జారిపతే తీసి యిచ్చేడు. 'థాంక్స్' అని నవ్వేసరికి ఆయన తనేం చదువుతున్నదీ, తన పేరేమిటి వివరాలన్నీ అడిగేడట. దాంతో బస్సు దిగేలోపల వాళ్ళకు గాఢస్నేహం యేర్పడింది వాళ్ళిద్దరికీ. మనోహరాయన్ని మొదటి సారిగా యెప్పుడు చూసిందీ గుర్తులేదటగాని కనపడినప్పుడల్లా నవ్వుతూ పలకరిస్తాడట!

ఇలాంటివన్నీ వింటూ భయంతో బిగుసుకు పోయేదాన్ని నేను. రాత్రిళ్ళు ఒంటరిగా పడుకున్నపుడు ఆ పగలల్లా ఇందిరతో గడిపిన జీవితం జ్ఞప్తికి వస్తే నా గుండెను యెవరో పిండివేస్తున్నట్లు బాధపడేదానిని. ఆ రోజుల్లో ఆమెతో యెందుకలా తిరిగేనో యిప్పటికీ నాకు అర్థంకాదు. అప్పుడేదో పిశాచం ఇందిర రూపంలో నన్నావహించి నా యిష్టానికి వ్యతిరేకంగా నన్నా పనులన్నీ చేయించింది. ఆ రోజుల్లో ఒక రకంగా నా వంటిమీద పూర్తి స్పృహలేదని చెప్పాలి. కాని నా చుట్టూ దట్టమైన చీకటి వలయాలు వలయాలుగా తిరుగుతోందనీ, ఒకనాడు ఆ చీకటి పూర్తిగా నా జీవితాన్నే ముంచుతుందని నాకు తెలిసేది.

(ముగింపు పైవారం)






(గత సంచిక తరువాయి)

ఆ రోజు—నా జీవితాన్నే మార్చివేసిన ఆ రోజు, నా బ్రతుకుతో విషభాండం బ్రద్దలైన ఆ రోజు యిప్పటికి తల్చుకుంటే, బాధతో; సిగ్గుతో, అసహ్యంతో చచ్చిపోతాను. ఆ రోజు సాయంత్రం ఫస్టు షోకి వెళ్ళాం 'ప్లాజా'లో ఏదో ఇంగ్లీషు పిక్చర్ వస్తే, నాకు లోపల భయంగానే ఉంది. ఇన్నాళ్ళూ మ్యాట్నీషోలకు వెళ్ళేను కాని, రాత్రిపూట యెప్పుడూ యిల్లువదిలి బయటలేను, ఇంట్లో అమ్మావాళ్ళు ఎదురు చూస్తుంటారని ఓపక్క బెంగ, ఎవరైనా బంధువులుగాని, మా నాన్నగారి స్నేహితులు గాని యెవరైనా కనిపిస్తే ఒకమ్మాయి వెంట అంతదూరం రాత్రి పూట సికింద్రాబాద్ వెళ్ళి సినిమా చూసి వస్తున్నావని మావాళ్లతో చెప్తారని మరోవంక భయం. పోనీ అంత భయపడుతున్న దానిని ఆ సంగతి ఇందిరతో చెప్దామంటే ధైర్యం చాలేది కాదు, పైగా ఎగతాళి చేస్తుందని భయం. ఎలాగో సగం చచ్చి హాలువరకు వెళ్ళేను.

ఆక్కడకు వెళ్ళేక తెలిసింది సినిమాకు వచ్చింది మేమిద్దరమే కాదని మాతోపాటు మరిద్దరు యువకులున్నారని — అందులో 'సురేశ్' ఒకతను, రెండవ అతను 'ప్రకాశ్'. సురేశ్‌ను నేను అంతవరకు చూడలేదు గాని అతనిపేరు రెండు మూడుసార్లు ఇందిర అంటుంటే విన్నాను. అతనిపేరు అంతబాగా గుర్తుంటానికి కారణం యేమిటంటే అతను యెంతో అందంగా ఉంటాడని చెప్తుండేది ఇందిర యెప్పుడూ. కాని నేనంతగా ఆమెను పట్టించుకోలేదు.

ఇప్పుడు స్వయంగా చూసేక ఇందిర మాటల్లో అతిశయోక్తి యేంలేదని తెలిసింది. అసలు మనుష్యుల్లో అందునా మగవాళ్లలో అంత అందమైనవాళ్లుంటారని నేను ఊహించనుకూడా లేదు ఎప్పుడూ. రెప్ప వాల్చకుండా అతనివే చూస్తూ నిలబడ్డాను నేను. ఇందిర నా చెయ్యి నొక్కేసరికి యీ లోకంలో పడ్డాను. ఆమె చిలిపిగా నవ్వింది.

ఆ నవ్వు యెందుకో వెగటుగా అనిపించింది నాకు. తల వంచుకున్నాను నేను.

హాల్లోకి వెళ్ళి కూర్చున్నాం. ముందు ప్రకాశ్, తరువాత ఇందిర, ఆ తరువాత నేను, నా పక్కన సురేశ్—ఈ రకంగా కూర్చుంటామని మొదట ఊహించని నేను కంగారుపడ్డాను. పరపురుషుడి పక్కన కూర్చుని ఉన్నానన్న భావం నా నరాలు బిగుసుకుపోయేట్లు చేసింది. కాని యేదో తెలియని అనుభూతితో నా శరీరం పరవశించి పోయింది. రాజకుమారుడిలా అందంగా హుందాగా ఉన్న సురేశ్ వెంట కూర్చుంటే ఆ క్షణంలో నా హృదయం నాకు తెలియకుండానే ఆనందంతో గంతులు వెయ్యసాగింది. ఓపక్క యిష్టం, మరోపక్క భయం,—ఒక చిత్రమైన మానసికస్థితిలో పడిపోయేను నేను.

ఇక్కడ నాగురించి చెప్తాను. అప్పుడు నా వయస్సు పద్దెనిమిది సంవత్సరాలు. నేను పుట్టి పెరిగిన కుటుంబం, నా మనస్తత్వం, దానికి తోడు నేను ఆడపిల్లల కాలేజీలో చదవటం యివన్నీ నన్ను యిన్నాళ్ళూ పురుషులకు దూరంగా ఉంచినయ్. అంతమాత్రాన నాలో కోరికలు లేవనుకోటం పొరపాటు. కన్నె పిల్లలందరిలాగే నాకూ ఎన్నో కలలున్నయ్. ఆ కలల్లో ఒక సుందర గంభీరవిగ్రహం

ఠీవిగా కనిపిస్తూండేది. ఆ దివ్య మంగళ సుందరమూర్తికి పాదదాసిని నేను. అతను నా భర్త, నా ప్రపంచం, నా దైవం నా సమస్తమూ అతనే. అతను ఒక వీణ అయితే అది వినిపించే మధుర నాదాన్ని నేను. అతనో సుందర గులాబీ పుష్పమైతే అది విరజిమ్మే కమ్మని పరిమళాన్ని నేను. అతనో చందమామ అయితే అతను ప్రసరింపజేసే శీతలకాంతిని నేను. అతను లేనిదే నేను లేను. నేనతని శరీరంలో ఆత్మలో ఒక భాగాన్ని మాత్రమే.

ఇలా నేను చూడని, నా రాజకుమారుడినిగురించి ఎన్నో కలలు కంటూ ఉండే దానిని. ఆ కలలు ఒక రూపం ధరించే రోజూ, నా రాజకుమారుడిలో నేను లీనమయ్యేరోజు ఎప్పుడు వస్తుందా అని నిరీక్షిస్తుండేదానిని అనవరతమూ. మరో ముఖ్యమైన విషయమేమిటంటే నా భర్తలోనే ఆ గుణాలన్నీ ఉండాలనీ, ఎప్పుడూ కోరుకునేదానిని. ఏదో ఒక ఆకర్షణ ఉందని ఎవరినో వెర్రిగా ప్రేమించటం తరువాత ఆశాభంగం పొందటం మరల యింకొకరిని ప్రేమించటం, చివరికి యెవరినో పెళ్ళిచేసుకుని జీవచ్ఛవంలా బ్రతకటం యివన్నీ నాకు నచ్చేవికావు. అందుకే ఇందిర తన బాయ్ ఫ్రెండ్సుని అంతగా ప్రేమించటం చూసి అసహ్యించుకునేదానిని వీళ్ళందరిమీద చూపే ప్రేమ వంతటినీ తన భర్తమీద చూపితే ఎంత బాగుండును అనుకునే దానిని.

కాని యిప్పుడు యీ సురేశ్ పక్క కూర్చున్న యీ సమయంలో నా హృదయంలో యేదో మెత్తదనం బయలుదేరింది.

ఇందిర సురేశ్ వైపు చూస్తూ 'ఈమె మిస్ భారతి. గివ్ హర్ కంపెనీ' అన్నది నవ్వుతూ.

నేను తెల్లబోయి చూసేను. ఇదేమిటి నా పేరు భారతి అంటుందని.

ఇందిర కళ్ళతో సైగచేసింది. నేను మెదలకుండా ఊరుకున్నాను.

ఇందిర ప్రకాశ్‌తో గట్టిగా నవ్వుతూ ఏవో కబుర్లు చెప్తోంది. సురేశ్ నా పక్కగా జరిగి నన్నేదో అడుగుతున్నాడు. నాకంతా అయోమయంగా ఉంది. ఇందిర సురేశ్ అంటే తనకెంతో యిష్టమనీ, అతనికి కూడా తనంటే యిష్టమనీ చెప్పింది. మరి ఈ ప్రకాశ్ ఎవరు? అతనితో యింత చనువుగా మాట్లాడుతోందే సురేశ్‌ని వదిలేసి! సురేశ్‌కి కోపం రాదా? సురేశ్ మాత్రం? తనకుదగ్గరగా జరిగి యెంతో చనువుగా మాట్లాడుతున్నాడే, ఏమిటిదంతా? ఇదేదో పద్మవ్యూహంలా ఉందే' అలా ఆలోచించుకుంటూ కూర్చున్నాను

ఓ పక్క ఆ రకంగా ఆలోచిస్తున్నా మరోవంక సురేశ్ సాన్నిహిత్యం నాకెంతో ఆనందాన్నిచ్చింది. అతని అందాన్ని చూసి నేను వివశనైన మాట నిజం.

'ఇంటర్వెల్'కి సూచనగా 'లైట్లు వెలిగినయ్, అంతవరకు అస్పష్టంగా కనపడిన సురేశ్ వంక చూసేను. అతని కళ్ళు మెరుస్తున్నయ్. ఎంత ఆకర్షణ యీ యువకునిలో! ఇంత అందమైన యువకుడు ఇందిరంటే యెలా యిష్టపడ్డాడు? ఐనా స్త్రీ పురుషుల మధ్య ఆకర్షణకి అందంతో పనేమిటి? ఇందిర అతి సామాన్యంగా ఉంటుంది రూపం విషయంలో. ఐనా యెంతో మహామహా అందగత్తెలను వలకరించటానికే సాహసించలేని మగవాళ్ళంతా ఇందిర వెంటే యెందుకు పడతారో అర్థం అయింది. ఒక స్త్రీలో కాని, పురుషుడిలోకాని ఎదుటి సెక్సుని ఆకర్షించాలన్న ఉద్దేశ్యం ప్రబలంగా ఉండి, దాని కనుకూలంగా ప్రయత్నాలు కూడా చేస్తే తప్పకుండా వాళ్ళు నాకర్షించగలుగుతారు. ఇందిరకు మగవాళ్ళంటే మోజు. ఆ మోజు కొద్దీ వాళ్ళని తన చూపులతో, మాటలతో ఏ రకంగానైనా ఆకర్షించాలని ఎప్పుడూ తాపత్రయ పడుతుంటుంది. అందుకే మగవాళ్ళు ఆమె వేపు ఆకర్షింపబడతారు.

సురేశ్ కూడా అలాటి మగవాళ్ళలో ఒకడనుకోగానే నా కెందుకో అసూయలాటి భావం కలిగింది. వెంటనే నన్ను నేను విమర్శించుకున్నాను. ఇందిరంటే అతను యిష్టపడితే నా కెందుకు మధ్య అసూయ? అతను నా కేమవుతాడు?' వెంటనే నాలో కదలిక బయలుదేరింది.

సురేశ్ ప్రథమ వీక్షణంలోనే నా హృదయాన్ని దోచుకున్నాడు! ఆ విషయం అనుకోగానే నా కెందుకో భయం సంతోషం రెండూ కలిగినయ్.

సురేశ్ కూల్‌డ్రింక్సుకి ఆర్డరిచ్చేడు తాగేం. లైట్లారిపోయినయ్.

మళ్ళీ మసకచీకటి, నన్నవి చీకటి కొద్దిసేపయినాక నా చేతిమీద యేదో వేడి స్పర్శ తగలటం చూసి ఉలికిపడ్డాను అది సురేశ్ చెయ్యి!

నా శరీరంలో రక్తప్రవాహం ఆగిపోయింది కొద్ది క్షణాలుపాటు మొద్దులాయిలా కూర్చుండిపోయేను. కాని వెంటనే నా చేతిని తీసేసుకున్నాను. ఆ తరువాత యేం చెయ్యలేదు. సినిమా అయేవరకు నేను లోకంలో లేను.

మళ్ళీ లైట్లు వెలిగినయ్. సినిమా అయిపోయింది. లేలుతూ బయటకు వచ్చేను. ఎవరివంకా చూడటంలేదు నేను. చూడటానికి భయం వేసింది.

ఇందిర రిక్షాలు పిలిచింది మా యిద్దరికీ చెరోటీ. నా రిక్షాలో కూర్చున్నాను. చివరకు రిక్షా వదిలేముందు మర్యాదకోసం వాళ్ళిద్దరికి గుడ్‌నైట్ చెప్పేను. ఆఖరికి అప్పుడు సురేశ్ వంక చూసేను. మత్తుగా అందంగా నాడిగా వచ్చి నా గుండెను తాకినయ్ అతని చూపులు. నా గుండె ఝల్లుమంది. తల తిప్పేసుకున్నాను. రిక్షా సాగిపోయింది.


ఆ రాత్రి నేను భోజనం చెయ్యలేదు. నిద్రపోలేదు సురేశ్ స్పృశించిన నా చేతిని పదేపదే చూసుకున్నాను. ఆ స్పర్శ నాలో కలిగించిన అనుభూతిని తల్చుకున్నాను. 'ఎంత తియ్యటి అనుభూతి!' ఎవరో అంటున్నారు నాలోనుండి. కాని నేను మాత్రం భయపడిపోతున్నాను. 'ఏం జరిగిందినాకు? ఏం జరిగింది?'

ఎప్పుడో నిద్రలోకి ఒరిగేను. మళ్ళీ మెలకువ. వెంటనే నిద్ర. ఆ నిద్రలో నన్నవి పురుషస్పర్శ!

తెల్లవారింది. రాత్రిని తలుచుకుంటే భయం వేసింది. మామూలుగా కాలేజీకి వెళ్ళేను. ఇందిర నవ్వింది నన్ను చూడగానే 'రాత్రల్లా నిద్రలేనట్లుందే' అన్నది. నా కసహ్యం వెయ్యలేదు—ఎందుకో.


ఆ తరువాత ఆదివారం జీవ్వాయే గార్డెన్సుకు పోదామంది. ప్రకాశ్, సురేశ్ కూడా వస్తున్నారట

సురేశ్! నా గుండె జలదరింతలనయింది



6 HP 650 R.P.M.
ఉత్పత్తిదారులు :-
శ్రీ తిరుమల ఇంజనీరింగ్ కార్పొరేషన్,
191, శివాజీ ఉద్యమ నగర్,
కొల్హాపూర్, (మహారాష్ట్ర)
ఆంధ్రప్రదేశ్‌లో జిల్లా వారీ ఏజెంట్లు కావాలి

వాయిదాల చెల్లింపుపై ట్రాన్సిస్టర్



నెలకు రు. 10/ వంతున సులభముగా చెల్లించి రు. 320 విలుగల 'టెలిక్వీన్' పోర్టబుల్ 3 బ్యాండ్స్ ఆల్ వరల్డ్ 8 ట్రాన్సిస్టర్లు పొందండి. వివరములకు :
ATLAS CO., (AP-22)
Box No. 1329, Delhi-6.

రు. 20 కి గడియారం పొందండి


మాచే క్రొత్తగా కనిపెట్టబడిన స్కీము ద్వారా రు. 147 విలువగల మా రోమర్ పాపులర్ వాచీని రు. 20 లకే పొందండి
నేడే మీ ఆర్డరు పంపండి
Romer Agencies, (AP 15)
Box 1441, DELHI-6.

# తప్పెవరిది?

నేను రావన్నాను పిల్చిందంది ఇందిర. రాను, రాలేను అని ఖచ్చితంగా చెప్పేను.

కాని, కాని — నా అంతరాంతరాల్లో ఓ బలహీన రేఖ మెదిలింది. సురేశ్‌కోసం వెళ్ళమంటూ ప్రోత్సహించింది నా హృదయం. ఆ బలహీనతకు లొంగిపోయేను. ఆదివారం ఇందిరతోపాటు వెళ్ళేను.

ఈసారి నా కంటికి మూర్తీభవించిన మన్మథుడిలా కనపడ్డాడు సురేశ్. నాలోని స్త్రీత్వం మేల్కొంది. నా హృదయం అతనిని చూస్తూనే పురి విప్పిన నెమలిలా నాట్యం చెయ్యసాగింది.

నాలోని గాంభీర్యం, నమ్రతా; అన్నీ ఎగిరిపోయినయ్. అతనితో యేవేవో మాట్లాడేను. పగలబడి నవ్వేను. అతనేం చెప్పినా, ఏం మాట్లాడినా అద్భుతంగా కనిపించింది నాకు. ఆ రోజల్లా హాయిగా గడచిపోయింది.

ఆలా నాలుగైదుసార్లు అతనితో విహారాలకు, సినిమాలకు వెళ్ళటం జరిగింది. ఆ కొద్దిసమయంలోనే అతను నా హృదయాన్ని ఆక్రమించేసుకున్నాడు. నాకప్పటికి పూర్తిగా తెలిసింది—నేనతనిని ప్రేమిస్తున్నానన్న సంగతి

అంతకుముందు నేను ఊహాలోకంలో నా భర్తను చిత్రించుకుని అతనిని ప్రేమిస్తుండేదానిని. నా పెళ్ళయిన వెంటనే ఆ ఊహాచిత్రానికి బదులు రక్తమాంసాలుగల నా భర్తనే ప్రేమించవచ్చుననుకునేదానిని. వివాహిత అయిన స్త్రీ తన భర్తను ప్రేమించి ఆరాధించటం ఎంతో గొప్పగా ఉండవచ్చు. కాని ఒక పురుషుడిని ముందుగానే ప్రేమించి తరువాత వివాహమాడితే—అదో రకం థ్రిల్! నవలలు, సినిమాలు తమ ప్రభావాన్ని నామీద చూపటం ప్రారంభించేయ్.

ఆ వయసే అలాటిది. ఆ సమయంలో ప్రతి బాలికకూ ప్రేమ కావాలి. ఒక పురుషుడిని ప్రేమించటంకన్న ఎక్కువగా ఆ పురుషుడు తనని ప్రేమిస్తున్నాడన్న భావం ఎంతో తృప్తిని, గర్వాన్నియిస్తుంది. సురేశ్‌ని ప్రేమించటం మొదలెట్టేను నేను. ఊరికే ప్రేమించటమేకాదు, అతనిని తప్ప మరొకరిని వివాహమాడకూడదన్న నిశ్చయానికి కూడా వచ్చేను.

కాని ఈ సంగతి అతనికి చెప్పటానికి సాధ్యపడలేదు నాకు. మొదటి సంగతి, అతనికి నా గురించి యేం తెలియదు. ఆఖరికి అతని దృష్టిలో నా పేరు 'భారతి'. అలాటివాడిని నన్ను పెళ్ళి చేసుకోమని ఎలా అడగను? ఐనా యిప్పుడు తొందరేం వచ్చింది, నెమ్మదిగా అడగవచ్చుననుకున్నాను.

సురేశ్ కూడా నా యెడల ఎంతో అభిమానం చూపటం, ఇందిరకన్న నాతోనే చనువుగా ఉండటం నాకు ధైర్యాన్నిచ్చింది. మొదటిసారిగా నా అందానికి నేను పొంగిపోయేను. అందం విషయంలో ఇందిర నా కాలిగోటికి కూడా పనికిరాదు. పైగా నాలాటి స్వభావం ఏ పురుషుడికైనా నచ్చుతుంది. ఇందిరలోలా నాలో విశృంఖలత లేదు. అలా ఆలోచించుకుంటూ తృప్తిపడ్డాను నేను.

కాని హఠాత్తుగా నా నెత్తిన పిడుగు పడ్డట్టు ఒక వార్త తెలిసింది. ఆ మధ్య పదిరోజులుగా ఇందిర సురేశ్ వాళ్ళతో కలసి ఎక్కడికూ తీసుకువెళ్ళటం మానేసింది. కొన్నాళ్ళు తనే తీసుకువెళ్తుందని వేచిఉన్నాను. కాని ఆఖరికి నిగ్రహించుకోలేక అడిగేను. 'సురేశ్ ఏమయ్యాడు? కనపట్టంలేదే' అన్నాను.

'ఏమో నాకేం తెలుసు?' అన్నది ఇందిర. ఆమె అప్పుడు బాటనీ రికార్డులో డయాగ్రమ్స్ వేసుకుంటోంది. మేము కాలేజీలో 'లవర్స్ రాక్' దగ్గర కూర్చున్నాం. ఆమె సమాధానం నాకు బాధ కలిగించినా, ఆశ్చర్యాన్ని కలిగించలేదు. ఎందుకంటే ఆమె స్వభావమే అంత. ఎంతోమంది కలుస్తారు ఆమెను. ఎలా కలుస్తారో అలాగే వెళ్ళిపోతారు. ఈ మధ్యలో సినిమాలు, పిక్నిక్‌లూ—ఆ మాత్రం వినోదం చాలు ఇందిరకు. ఆమె అల్పసంతోషి.

నిట్టూర్చేను నేను.

కాని సురేశ్‌ని ఎలాగైనా చూడాలి అని నాకు కోరికగా ఉంది. అందుకని నేను 'పోనీ కనీసం అతని అడ్రెస్సయినా తెలుసా?' అనడిగేను.

'ఊహూఁ, అతనేం చేస్తున్నాడో కూడా తెలియదు. అన్నట్లు ఈ మధ్య అతనికెక్కడికో ట్రాన్స్‌ఫరయిందని యెవరో

అన్నట్లు గుర్తు. ఏం అతనితో నీకేం పని?' రికార్డులోనుండి తలెత్తకుండానే అడిగింది ఇందిర.

ఇక నాకు దుఃఖం ఆగలేదు. ఏమని చెప్పను ఆమెతో? నా గురించి యేమీ తెలియని ఒక పురుషుడిని పేరు తప్ప మరేం తెలియకపోయినా అతనిని ప్రేమించేనని, అతనిని తప్ప మరెవ్వరినీ పెళ్ళిచేసికోనని ఎలా చెప్పనామెకు? అసలు ఇందిరకు ప్రేమంటే ఏమిటో తెలుసా?

మాట్లాడకుండా ఇంటికి వెళ్ళిపోయాను నేను. అప్పటినుండి పిచ్చి యెత్తినట్లయింది నాకు. నేను నిజంగానే సురేశ్‌ని ప్రేమించేను. నాకు తెలిసిన ప్రథమ పురుషుడు సురేశే. నాది కూడా తొలి ప్రేమే.






చూడండి ఉతికే బట్టలన్నీ మెరయుచుండే తెలుపు! విస్మయకరమైన తెల్లదనం! ఇది యెన్నో ముద్దలు కొలది నురగ గల సర్ఫ్ యొక్క ఉతికే అధిక శక్తి వల్లనే. మీ బట్టలన్నిటి ఉతుకను చాలా సులభం చేస్తుంది. మీ పిల్లల బట్టలు, షర్టులు, చీరలు...ప్రతీది అమిత తెల్లగాను, ప్రతీదీ పరిశుభ్రంగాను వుంటుంది. సర్ఫ్‌తో ఇంట్లో ఉతుక్కొండి.

# సర్ఫ్ అమిత తెల్లగా ఉతుకును


లింటాస్ సు. 69-140 TL

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి



ప్రత్యేక చికిత్స
Licenced under M. & T. P
Act — Rule (83)
[illegible] తులం 1 కి రూ. 27/-. [illegible] ముందుగా పంపాలి.
డా. రత్నం సన్స్, (Estd 1904)
[illegible] వంతెన వద్ద,
New Malakpet,
హైదరాబాద్ — 36 ఆం. ప్ర.

పుస్తకములు
5 పుస్తకముల సెట్టు రు. 5-50
(1) కొక్కోకశాస్త్రం (2) సుఖ్రాత్ (3) [illegible] (4) 84 ఆసనములు (5) రహస్య ఫోటో ఆల్బం. ఒక్కొక్క పుస్తకం రు. 2/- పోస్టేజి, ప్యాకింగ్ అదనం. ఇంగ్లీషులో వ్రాయండి.
SULEKHA TRADERS,
(WAT-7) Beat No. 13, Aligarh.

రు. 20/-లకు ట్రాన్సిస్టర్
మిక్కిలి సరసమైన ధరలలో [illegible] రు. 20/-లకే [illegible]

కొత్త ఆల్‌వరల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్‌ను పొందండి. మీ అడ్రసు ఇంగ్లీషులో నేడే వ్రాయండి.
CEYLON TRADERS
(WAP-22)
Post Box 1257, DELHI-6.

# తప్పెవరిది?

మధురమైన నిర్మలమైన నా ప్రేమను నాకు మొదటగా పరిచయమైన పురుషుడికే అంకితం చెయ్యాలనుకున్నాను. కాని యిప్పుడు జరిగిందేమిటి? అప్పటినుండి ఇందిరతో స్నేహం తగ్గించుకున్నాను నేను. ఆమె కూడా యెందుకో నామీద శ్రద్ధ చూపటం మానింది. నా ఒంటరితనంలో సురేశ్‌తోటి పరిచయమైన దినాలే జ్ఞప్తికి వస్తుండేవి. నాటిని తల్చుకున్నకొద్దీ అతని చూపులు, అతని నవ్వు గుర్తుకు వచ్చి అతనిమీద ప్రేమ ద్విగుణీకృతమయ్యేది. గాలిలో దీపంలా నిరాధారము, నిరుపయోగము, హాస్యాస్పదమూ అయిన ఆనాటి నా అనురాగాన్ని తల్చుకుంటే యిప్పుడు నవ్వు కూడా వస్తుంది నాకు. నా ఆశలు యెంత అర్థహీనమైనవో నా ప్రేమ యెంత గుడ్డిదో నా కప్పుడు అర్థంకాలేదు.

ఫైనలియర్ పరీక్షలయినయ్. ఫలితాలు కూడా వెలిసినయ్. అందరూ ఆశించినట్లు ఫస్ట్‌క్లాసు రాకపోగా బొటాబొటీ పాసు మార్కులు వచ్చినయ్. అసలు పుస్తకాలు ముట్టుకుంటేనా సరిగ్గా? వేసవిలో నాకు పెళ్లి సంబంధాలు రాసాగినయ్. మావాళ్ల ప్రయత్నాలు చూస్తుంటే నాకు మతి పోయింది. నా మనసులో సురేశ్‌కి తప్ప మరో పురుషుడికి తావులేదు. అంతేకాదు. నాకు తెలిసిన, నేను ప్రేమించిన సురేశ్ యేనాటికయినా నా భర్త కాగలడని నాలో అదోరకం పిచ్చినమ్మకం పాతుకుపోయింది. ఎప్పుడో ఎలాగో వస్తాడు సురేశ్ నాకోసం, అని నా గాఢనమ్మకం.

అందుకే మావాళ్లు నా పెళ్లి ప్రయత్నాలు జరుపుతుంటే కోపం వచ్చింది నాకు. కాని నా మనసులోని కోరికను వెల్లడించే అవకాశం లేదు నాకు. మా నాన్న చండశాసనుడు. ఆయన యేమంటే అది జరిగితీరవలసిందే!

అందుచేత నిర్వచనంలా వాళ్లు జరుపుతున్న మంతనాలన్నీ చూస్తూ గడిపేను. అంతవరకు ఊరికే పెద్దవాళ్లు అవీ యివీ మాట్లాడుకోవటం తప్ప చూపులకని వరుడుగాని, అతని తరఫువాళ్లుగాని యెవ్వరూ రాలేదు.

కాని అకస్మాత్తుగా మా నాన్న ఒక రోజు వచ్చి రేపే అబ్బాయి వస్తున్నాడు చూడటానికి అని చెప్పేడు. వాళ్ల నాన్నగారు చిన్నతనంలో తనకి బాగా తెలుసట. అబ్బాయి బుద్ధిమంతుడు. విజయవాడలో ఉద్యోగం. ఏదో పనిమీద హైద్రాబాదు వచ్చేడట. అమ్మాయిని చూసి వెంటనే రేపు రాత్రికే మగల విజయవాడ వెళ్తాడట. అతనికి నచ్చితే తరువాత మిగతావాళ్లు కూడా వచ్చిచూస్తారట. ఏదో లాంఛనప్రాయంగా చూడటానికి వస్తున్నాడే తప్ప అంతా తల్లిదండ్రులయిష్టమేనట. వాళ్లు ఎలాచెప్తే అలా వింటాడు. వాళ్లపిల్లకి అందం, చదువు ఉండి మంచి సాంప్రదాయంగల కుటుంబంలోనుండి వస్తే చాలు. కట్నం విషయంలో కూడా పట్టింపు లేదట అంతగా. ముఖ్యంగా వాళ్లకు కావలసింది మంచి కుటుంబంనుండి వచ్చిన బుద్ధిమంతురాలైన పిల్ల! ఇలా వాళ్లని గురించి ఓ అర్థగంటసేపు ఏకరువు పెట్టేడు నాన్న.

రేపే పెళ్లిచూపులకు వస్తున్నారనటంతో నాకు భయంవేసింది. మనసులో సురేశ్‌ని ఉంచుకుని ఎవరో ముక్కూ మొహం తెలియని యువకుడిముందు పెళ్లిచూపులకోసమని కూర్చోవాలంటే అసహ్యం వేసింది నాకు. ఆ రాత్రంతా గుండె పగిలేలా యేడ్చేను. ఒక్కసారిగా నేను చచ్చిపోతే బాగుండునని కోరుకున్నాను. బ్రతకటం ఎంతో దుర్భరమనిపించింది. నా భావోద్వేగానికి తగ్గట్టుగా తెల్లవారేసరికి పెళ్లున జ్వరం వచ్చింది నాకు నూటరెండు డిగ్రీలతో.

ఇంట్లో అంతా కంగారుపడుతుంటే ఆనాటికి పెళ్లిచూపులు తప్పినయ్ కదా అని సంతోషపడ్డాను నేను. ఆ సాయంత్రం అతను వచ్చేడు కాని నాకు జ్వరంగా ఉండటంవల్ల నన్ను చూడకుండానే వెళ్లిపోయేడతను. మా కుటుంబాన్ని గురించి, మంచి చెడ్డలను గురించి వాళ్ల నాన్నగారికీ వాళ్లకూ అందరికీ తెలుసు కనుక అమ్మాయి రూపం అంత లెక్కలోకి రాదట. ఆ చవటను తల్చుకుంటే అప్పుడే అసహ్యం వేసింది నాకు. 'మా అమ్మా, చెల్లి వస్తారు వారంరోజుల తరువాత. మా చెల్లెలు కనుక సెలక్టు చేసిందంటే నాకు నచ్చినట్టే నమ్మకోండి' అన్నాట్ట!

కాబట్టి ఇప్పుడు తప్పించుకున్నా తరువాత తప్పలేదు నాకు. అతనన్నట్లు అతని అమ్మ, చెల్లెలు వచ్చేరు చూట్టానికి. వాళ్ళకంటికి నేను బ్రహ్మాండంగా కనపట్టంవల్ల వెంటనే నాలుగురోజుల వ్యవధి కూడా లేకుండా పెళ్ళి ముహూర్తం కూడా పెట్టించేరు.

ఇక నా మనసు రాయి చేసికోక తప్పలేదు. నా తొలి ప్రేమకథాలూ సుందర స్వప్నాలు, మధురోహాలూ అన్నీ చంపుకుని వివాహానికి సిద్ధపడ్డాను. నా హృదయం, ఆత్మ అన్నీ సురేశ్‌కి అంకితం చేసేను. ఇక తుచ్ఛమైన యీ శరీరం ఏమైతేనేం ఎవరిదైతేనేం అనుకున్నాను.

పెళ్ళిరోజు రానేవచ్చింది. మా కులాచారం ప్రకారం మేలిముసుగులో ఉన్నందువల్ల పెళ్ళి జరుగుతున్నంతసేపూ నాముఖంలోని భావాలను పందిట్లోని జనానికి, వరుడికీ కనపడకుండా దాచుకోగలిగేను. కాని ఎంతకాలం ఆడగలను దాగుడుమూతలు?

ఆ రాత్రి — నవదంపతులంతా ఆనందోత్సాహాలతో ఎదురుచూసే ఆ శోభనరాత్రి నాపాలిట కాళరాత్రిలా ఆసన్నమయింది. నా శరీరంమీద స్పృహలేదు. మాటిమాటికీ సురేశ్ జ్ఞప్తికి రాసాగేడు. ఇంకా అతను నా హృదయాన్ని విడిపోనలేదు. కాని నా వక్షస్థలంమీద వ్రేలాడుతున్న పసుపుతాడు అది తగదని హెచ్చరిస్తోంది.

బలవంతాన నా ఆలోచనలను అణచిపెట్టుకుని ఉత్తమ హిందూ స్త్రీలా, ఒక పురుషుడి భార్యలా నా విద్యుక్తధర్మాన్ని నిర్వర్తించటానికి గదిలో అడుగుపెట్టేను.

నేను లోపలకు ప్రవేశించగానే బయట అమ్మలక్కలు తలుపు గొళ్ళెం పెట్టేసేరు. అంటే యీ గదిలో నే నిప్పుడు ఖైదీనన్నమాట! మనసులేని వధువుకు వివాహబంధం సంకెళ్ళుగా తప్ప మరెలా కనపడతయ్?

రెండు నిమిషాలు అక్కడే నిల్చున్నాను. అతను మంచంమీద అటూ యిటూ కదిలినట్లు లీలగా తెలిసింది తల వంచుకున్న నాకు.

అతను దగ్గరకు పిల్చాడు, వెళ్ళక తప్పలేదు నాకు.

అతనిని నేను ప్రేమించలేదు, మోహించలేదు. కాబట్టి అతని హృదయం ఎలాటిదైనా, అతని రూపం ఎలాటిదైనా నా కవసరంలేదు. కాని నే నతని భార్యను అతని కోరికలు తీర్చటం నా ధర్మం.

మెల్లిగా నడచివెళ్ళేను మంచందగ్గరకు. మొట్టమొదట వంగి అతని పాదాలకు నమస్కరించేను—ఆ సమయంలో సురేశ్ జ్ఞప్తికి రాకుండా ఉండేందుకు శాయశక్తులా ప్రయత్నిస్తూ.

వెంటనే రెండు బలిష్ఠమైన చేతులు నా శరీరాన్ని చుట్టివేసినయ్. ఆ స్పర్శతో నిలువెల్లా వణికిపోయేను నేను. నామేలిముసుగు జారిపోయింది. ఒకరకమైన మూర్ఛావస్థలో అతని చేతుల్లో వాలిపోయేను.

కొద్దిక్షణాలు గడచినయ్, నాకు స్పృహ తప్పిపోతోంది.

'భారతీ! భారతీ!' అని యెవరో పిలుస్తున్నారు నన్ను.

ఓ! ఎంతతియ్యటిదా కంఠం! సురేశ్! ఔను, నా సురేశ్‌దే ఆ కంఠం!

మళ్ళీ అదే కంఠం! 'అయ్యో! భారతీ!'

పటుక్కున అతని పట్టు విడిపోవటం, నేను కళ్ళు తెరవటం ఒకేసారి జరిగినయ్.

ఓ... ఏమని చెప్పను నా భావాలు? ఆ మంచంమీద నా భర్తస్థానంలో కూర్చుని ఉంది యెవరోకాదు—సురేశ్! ఆనందోద్రేకాలతో నేను వేసినకేక నా కంఠంలోనే ఉండి పోయింది. నా శరీరంలోని అణువణువూ అతనిని చూడగానే పులకించిపోయింది. నా తొలిప్రేమ విఫలం కాలేదు. నేను ప్రేమించి మనసారా కోరుకున్న పురుషుడే నా జీవిత భాగస్వామి అయ్యేడు. అంతకంటె ఏ స్త్రీకైన యింక యేం కావాలి?

ఒక్కసారిగా లేచి సురేశ్ మెడ కౌగలించుకున్నాను.

'అబ్బ' సురేశ్, మువ్వా! ఎంత అదృష్టవంతులం మనం!' అన్నాను.

కాని ఆశ్చర్యం! అతను వెంటనే నన్ను విదిలించి కొట్టేడు.

'నువ్వు భారతివికదూ?' అన్నాడు తీక్షణంగా నా కళ్ళలోకి చూసి.


'ఊహూఁ, నాపేరు సుజాత, నీతో 'భారతి' అని చెప్పింది ఇందిర. అదంతా ఓ తమాషాలే, ఇందిర సంగతి నీకు తెలుసుగా?' అన్నా నవ్వుతూ.

కాని అతను నవ్వలేదు.

'ఛీ! ఇలాటి వంచకి నా భార్య అని నాకు తెలియదు.' అన్నాడు అసహ్యించుకుంటూ.

నా కాళ్ళక్రింది భూమి కదలిపోతున్నట్లయింది.

'క్షమించండి, నేను వంచకిని కాను...' అని మరి చెప్పబోయేముందే అతనందుకున్నాడు 'నువ్వు వంచకివికాదూ? మంచి కుటుంబంలోనుండి వచ్చినదానివి ఎంతో బుద్ధిమంతురాలి వనుకున్నాను. ముక్కూ మొహం తెలియని మగవాడితో అడ్డమైన



# తప్పెవరిది?

తిరుగుతూన్నా తిరిగి ఆఖరికి పేరుకూడా మార్చుకున్న నువ్వు పంచకిని కాక యేమిటి? నాతో 'భారతి' అంటూ చెప్పుకున్నావు. మరొకడితో 'మాలతి'గా తిరిగి ఉండవచ్చు. నిన్ను నమ్మేదెలా? ఇందిర ఎలాంటిదో నాకు తెలియదా? దానిస్నేహం చేసిన దానివి... పేర్లు మార్చుకో నేర్పినదానివి — మనిషంటే యెంతటిదానవో' అన్నాడు తను దంపుగా.

నాకు దుఃఖం ఆగలేదు 'మీ పాదం సాక్షిగా చెప్తున్నాను. నేనే పాపమూ యెరగను నాలో యెలాంటి కల్మషంలేదు ఇందిర రకరకాల తిరుగుళ్లు తిరుగుతుందని నాకు తెలుసు, కాని ఆమెకు యెంత దూరంగా ఉండాలన్నా తనే నాతో స్నేహం చేసుకుని నన్నుకూడా తనవెంట తిప్పుకుంది ఒక స్త్రీలో మీ భార్యలో ఎలాంటి పవిత్రత ఉండాలని మీరు కోరుకుంటున్నారో అది నాలో ఉంది అనుకోకుండా మిమ్మల్ని కలుసుకోవటం తటస్థించింది. ఆ రోజు ముందుగా మీరుకూడా సినిమాకి వస్తున్నట్లు నాకు ఇందిర చెప్పలేదు.

ముందే తెలిసి ఉన్నట్లయితే యెట్టి పరిస్థితుల్లోనూ నేనా సినిమాకి వచ్చేదాన్ని కాదు.

మొదటిసారిగా చూడగానే మీరు నన్నాకర్షించేరు. నాకు తెలిసిన ప్రథమ పురుషులు మీరే. నిజం నన్ను నమ్మండి మీరుకూడా నాతో ఆ కొద్దిరోజులూ యెంతో సన్నిహితంగా ఉండటంవల్ల మీరు నన్ను ప్రేమించేరని భ్రమపడ్డాను. నాకా త్వరగా మీరు కనపడటం మానివేసేరు. ఇందిరనడిగితే తనకి తెలియదంది. ఇంకా నేనేం చెయ్యను? తప్పే ధైర్యంలేక యీ పెళ్లికి ఒప్పుకున్నాను. మిమ్మల్ని చూడగానే నా కెంత ఆనందమయిందో మీరు కూడా నన్నుచూసి అలానే సంతోషపడతా రనుకున్నాను. కాని...కాని మీరిలా...' ఆపైన దుఃఖావేశంతో నా కంఠం పెగలలేదు.

కాని నా దుఃఖం అతని నేమాత్రం కదిలించలేదు. పైగా మరింత కటువుగా అన్నాడు. 'హుఁ, ప్రేమట ప్రేమ! పేరులు మార్చుకుని పరాయి మగవాడితో షికార్లు కొట్టే నీకు కూడా ప్రేమించటం చేతనవునా?'

అతని మాటలకు నా గుండెలో ముల్లు గుచ్చుకున్నట్లయింది. అయినా తప్పదు, అతను నా భర్త, 'నిజం. దైవసాక్షిగా చెప్తున్నాను. నాకు యింక యెవ్వరూ తెలియరు. మీరు తప్ప యీ లోకంలో అంతా పరపురుషులే నాకు. మిమ్మల్ని తప్ప మరో పురుషుడిని చేసికొన్నట్లయితే పరపురుషుడిని స్పర్శించినట్లే అయ్యేది. కాని నాకా దౌర్భాగ్యం తప్పింది దేవుడు కరుణించేడు. మీరా ఇందిరనే అడగండి నేనెలాంటిదాన్నో చెప్తుంది' అన్నాను.


'హుఁ, తోడుదొంగలు మీరిద్దరూ, ఒకరినిగురించి మరొకరిని అడగాలా! ఇది మరీ బాగుంది' అన్నాడు సురేశ్ వెటకారంగా.

అంతే, అతరువాత నేనెంత ప్రతిమాలినా నచ్చచెప్పినా లాభంలేక పోయింది. ఆ రాత్రే తలుపులుబాది గొళ్లెం తీయించేరు. నేను బజారుస్త్రీనని, మా నాన్నా వాళ్లు మోసంచేసి నన్ను అంటగట్టారని చెప్పి వాళ్లంతా వెళ్లిపోయేరు.

అమ్మ మొత్తుకుంది. నాన్న నన్ను చావబాదేడు. మెడ పట్టుకుని గెంటివెయ్యబోయేడు. బంధువులడ్డువచ్చి నాన్నని ఆపేరు. అతరువాత యెవరేంచేసినా లాభం లేక పోయింది.

ఆయన నన్ను వదిలేసేరు. నెలరోజులు తిరక్కుండానే మళ్లీ పెళ్లి చేసుకున్నట్లు కూడా తెలిసింది. ఇక నా స్థితి యెలా ఉందో వేరే చెప్పాలా? అమ్మగుండె ఆగి రెండు నెలల్లోనే చనిపోయింది. నాన్న దిగులుతో మంచమెక్కారు. ఇద్దరు చెల్లెళ్లు ఒక తమ్ముడు చదువుకుంటున్నారు. వాళ్ల భారం నామీద పడింది. వాళ్లకోసం విజయవాడలో ఓ చిన్న ఉద్యోగం చేస్తున్నాను.

మేడమ్! ఇదీ నాకథ. ఇదంతా చదివి మీరు కన్నీరు కారుస్తూ ఉంటారు. నాకు తెలుసు మీరెంత సున్నిత హృదయులో. కాని కన్నీరు కార్చి యేం ప్రయోజనం? చేతులారా నేనే సర్వనాశనం తెచ్చిపెట్టుకున్నాను. సురేశ్ ననవలసిన పనేం లేదిందులో. తను ముక్కూ మొహం తెలియని ఆడవాళ్లతో తిరగగా లేనిది తన భార్య పరపురుషుడి నీడకూడా సోకకుండా ఉండాలని కోరుకోవటం అన్యాయమని మీరు అనచ్చు. కాని మేడమ్! ఇది భారతదేశం. ఇక్కడ మగవాడికోనీతి, ఆడదానికోనీతి. అందుకు బాధపడటంలేదు నేను. నేను మనసా, వాచా ప్రేమించింది సురేశ్ నొక్కడినే. చివరకు అతనికే భార్యను కూడా అయేను. కాని విధి నామీద యెందుకింత చిన్నచూపు చూడాలి? ఏ కల్మషం లేని నా మనసుని అతను చదవలేక పోయేడెందుచేత? మానసికంగా, శరీరకంగా యెంతో పవిత్రంగా ఉన్న నేను యెందుకిలా బాధపడవలసి వచ్చింది? జీవితాంతం పెళ్లి కాకపోయినా, మరోరకంగానైనా బాధపడవచ్చు. కాని 'బజారుస్త్రీ'నన్న ముద్రను వేసి వెళ్లిపోయేడు సురేశ్. ఏ పవిత్రతకోసం సురేశ్ని పెళ్లాడాలని కోరుకున్నానో; యే పవిత్రతకోసం అతనే నా భర్త కూడా అని తెలియటంతోనే పరవశించిపోయేనో ఆ పవిత్రతే అపహాస్యం పాలవుతుంటే తప్పు



చేసేది ?

దేవ్వేమనాలి? స్వయంకృతమా? విధి విలాసమా? ఏమిటి?

ఏది యేమైనా ఎంతో పవిత్రంగా ఉన్న వ్యక్తి ఒక చిన్న తప్పటడుగు వేసినా భగవంతుడు క్షమించలేడని, అలాటి వారినే పెద్దగా శిక్షిస్తాడని తోస్తోంది నాకు. ఇందిరనే చూడండి, ఏ విషయాన్నీ సీరియస్‌గా తీసుకోదు, ఏ మనిషినీ గాఢంగా ప్రేమించలేదు. అందుకే ఆమె జీవితంలో ఒడిదుడుకులనేవి ఉండవు. ఆమె నాలా 'పవిత్రత' విషయంలో విషమ పరీక్షల నెదుర్కోనక్కర్లేదు. ఆమె స్వభావం, నడవడి అన్నీ నచ్చిన వాడే కోరి చేసుకుంటాడామెను. ఎటువచ్చీ మడికట్టుకు కూర్చున్న నాలాటివాళ్ళే స్వభావానికి కొంచెం విరుద్ధంగా ప్రవర్తిస్తే అపనిందల పాలవవలసి వస్తుంది. చిత్రం కదూ?

ఇంక యింతకంటె యేం వ్రాయను మేడమ్! మీరంతా యెంతో గొప్పగా ఊహించుకుని యెంతో ప్రేమించిన సుజాత జీవితం యిలా అయింది. దీనికి యెవరినీ నిందించనవసరం లేదు — ఆఖరికి ఇందిరను కూడా. ఎందుకంటె నన్ను నాశనం చెయ్యాలని, నేను దుఃఖపడాలని ఆమె యెన్నడూ కోరుకోలేదు. కోరుకోదు కూడా. కాని ఆమెకు తెలియకుండానే నా జీవితం ఆమెవలన నాశనం అయింది. దానికి బాధ్యతంతా నామీదే పెట్టుకుంటున్నాను'

ఇంక ఆపేస్తాను. వీలైతే అప్పుడప్పుడు ఉత్తరాలు వ్రాస్తూండండి.

మీ

సుజాత

ఉత్తరం చదవటం అవగానే నా కళ్ళు నీళ్ళతో నిండిఉన్నయ్. !సుజాతా! నువ్వన్నట్లు జరిగింది. ఇందిర యిప్పుడు చక్కగా తనకి నచ్చినవాడిని, తనని మెచ్చినవాడిని చేసికొని హాయిగా కాపురం చేస్తోంది. ఇంకా వివరంగా చెప్పాలంటే ఆమెది ప్రేమ వివాహం! లవ్ మారేజ్!

ఎంత చిత్రమైనదీ భారతదేశం! ఇక్కడ పవిత్రంగా ఉండే ప్రతి స్త్రీకి పరీక్షలు తప్పవు. అనాదిగా భారత స్త్రీ జాతి యెదుర్కొంటున్న సమస్యే యిది. పతివ్రతా మూర్తియైన అనసూయకు శీలపరీక్ష తప్పలేదు. తన శరీరంతో అగ్నిని పవిత్రం చెయ్యగలిగిన సీతాదేవికి అపవాదు తప్పలేదు. కాని అతి హీనాన్యంగా బ్రతుకున్న వేలాది స్త్రీలు సుఖంగా సంతోషంగా జీవితం గడుపుతూనే ఉన్నారు.

ఇందిరలాటి స్త్రీని యే పురుషుడూ శీల పరీక్షను కోరడు. తనకి నచ్చితే వివాహమాడతాడు. లేదా అలాటి స్త్రీలకు దూరంగా ఉంటాడు. ఎటువచ్చీ సుజాతలాటి నిర్మల హృదయులకే యీ రంపపుకోత! ఏమిటీ విచిత్రం? ఎక్కడుందీ లోపం?

హఠాత్తుగా కరెంటు పోయింది. గదంతా చిమ్మచీకటి. బయట ఫెళఫెళ మనే ఉరుములతో మెరుపులతో వర్షం.

కొంతసేపటికి కరెంటు రావచ్చు. రేపటితో యీ వర్షం ఆగిపోవచ్చు. కాని సుజాత హృదయంలో ఆరిపోయిన ఆశాజ్యోతి మరల వెలగదు. కన్నీటి వర్షాన్ని కురిపిస్తున్న ఆమె కళ్ళకిక విశ్రాంతి ఉండదు, ఎందుచేత? దీనికి బాధ్యులెవరు?

